

మిర్జాపల్లి గిరిజనతండాలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్న జడ్పీటీసీ మాధవి



హవేళీఘనపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# కేసీఆర్.. హ్యాట్రిక్ సీఎం తథ్యం

- కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మొద్దు
- ఇంటింటి ప్రచారంలో జడ్పీటీసీ పట్లోరి మాధవి

చిన్నశంకరంపేట/మెదక్ అర్బన్, నవంబర్4: కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని జడ్పీటీసీ పట్లోరి మాధవి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని మిర్జాపల్లి గిరిజనతండాలో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో వివరాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయితే తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబానికి సన్నబియ్యం, ప్రతి మహిళకు 'సౌభాగ్య లక్ష్మి' పథకం ద్వారా నెలకు రూ.3000లు, గ్యాస్ సిలిండర్ రూ.400లకే అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంటు కష్టాలు తప్పవన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయమాటలు విని ప్రజలు మోసపోవద్దన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేశారని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ రైతుబీమా, రైతుబంధు వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మైనంపల్లి హన్మంతరావు మెదక్ ప్రజలకు చేసింది ఏమి లేదు ఎద్దేవా చేశారు. ఇప్పటికే పద్మాదేవేందర్‌రెడ్డి గెలుపు ఖాయమైందని, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచులు బుజ్జి పడాల రమాదేవి, బందేళ్ల జ్యోతి సుధాకర్‌నాయక్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

**సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ..**

మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి మద్దతుగా హవేళీఘనపూర్‌లో ఆత్మకమిటి మాజీ చైర్మన్ ఏసురెడ్డి, ఉపసర్పంచ్ మోహన్‌గౌడ్, మాజీ సర్పంచ్ సునీతసాయిలు, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్, వార్డు సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు ఓటుతో తమ మద్దతును తెలపాలని కోరారు.

## నేడు మంత్రి సత్యవతి రాథోడ్ రాక

నర్సాపూర్, నవంబర్4: నర్సాపూర్ పట్టణానికి నేడు గిరిజనాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ రానున్నారని బీఆర్ఎస్ పార్టీశ్రేణులు శనివారం తెలిపారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలో కంజర్ల శంఖర్‌యాదవ్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10:30 గంటలకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి గిరిజనుల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి సత్యవతిరాథోడ్ ముఖ్య అతిథిగా రానున్నారు. గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశం నర్సాపూర్ పట్టణంలోని నిమిషాలకు ఉంటుందని వెల్లడించారు.



పెద్దతండాలో ప్రజలతో అభివృద్ధి పనులపై ముచ్చటిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్

## బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

- అందోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్

రేగోడ్, నవంబర్4: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామంలో అమలవుతున్న తీరుతెన్నులను ప్రజలకు వివరించాలని అందోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ కార్యకర్తలకు సూచించారు. శనివారం మండలంలోని పెద్దతండా వాసులను కలిసి ఆయన ముచ్చటించారు. ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని అర్హులైన లబ్ధిదారులు వినియోగించుకొని అభివృద్ధి పథంలో పయనిస్తున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి సీఎం కేసీఆర్‌కు అండగా నిలిచేందుకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మద్దతు తెలపాలని కోరారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకుల చేరిక

అల్లాదుర్గ్, నవంబర్4: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు యువత ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బ్రహ్మం అన్నారు. మండలంలోని గడిపెద్దాపూర్ గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి అందోల్ ఎమ్మెల్యేగా చంటి క్రాంతి కిరణ్‌ను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లె గడ్డ నర్సింలు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.





విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న మేజిస్ట్రేట్

## నేటి బాలలే రేపటి పౌరులు

మెదక్ అర్బన్, నవంబర్ 4: నేటి బాలలే రేపటి పౌరులని స్పెషల్ మొబైల్ కోర్టు మేజిస్ట్రేట్ కల్పన అన్నారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గవర్నమెంట్ న్యూ హైస్కూల్‌లో విద్యార్థులకు 'చట్టాలపై అవగాహన' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ మాట్లాడుతూ.. బాల్యవివాహాలు చేయడం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, పిల్లల హక్కులు, పోక్సో చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు దుర్గారెడ్డి, బాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.లక్షా 60 వేల నగదు స్వాధీనం

పాపన్నపేట, నవంబర్4: పాపన్నపేట మండల నార్సింగి గ్రామ శివారులోని దారి దేవుడు ఆలయం వద్ద శనివారం పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఆటోలోని ఓ వ్యక్తి వద్ద రూ.1,60,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పాపన్నపేట ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపారు. ఎటువంటి రసీదు లేకుండా నగదు తీసుకుని వెళ్తుండగా పట్టుబడిన ఈ నగదును పంచనామా నిర్వహించి, స్వాధీనం చేసుకున్నామని ఎస్సై వివరించారు.

## సమ్మేళనానికి తరలిన మైనార్టీలు

శివ్వంపేట/చిలిపిచెడ్, నవంబర్ 4: నర్సాపూర్ పట్టణంలో నిర్వహించిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ రానున్న నేపథ్యంలో శనివారం శివ్వంపేట మండలం నుంచి జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు లాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షఫియోద్దిన్, ఉపాధ్యాక్షుడు షేక్ అలీ, దావూద్‌తో పాటు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సాపూర్ పట్టణంలో హోంమంత్రి సభకు మండలంలోని గౌతాపూర్, చిట్కు ల్, ఫైజాబాద్, చండూర్ తదితర గ్రామాల నుంచి తరలివెళ్లారు. అజ్జమర్రి సర్పంచ్ పరశురాంరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్లారు.

## అక్రమ మద్యం సరఫరా చేస్తే కఠిన చర్యలు: ఎక్సైజ్ సీఐ

మెదక్ అర్బన్, నవంబర్4: అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎక్సైజ్ సీఐ నాగేశ్వర్ అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో శనివారం మెదక్ స్టేషన్ పరిధిలోని ప్రైవేట్ గోడౌన్స్, ఫంక్షన్ హాల్స్‌లను, వాహనాలను విస్తృతంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోడౌన్స్‌ల్లో ఎటువంటి అక్రమ మద్యం నిల్వ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని, పార్సిల్ సర్వీస్ కేంద్రాల నిర్వాహకులు కూడా నిషేధిత వస్తువులను సరఫరా చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అక్రమ మద్యం నిల్వ చేసిన, అమ్మకాలు జరిపినా ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని ఎక్సైజ్ కంట్రోల్ రూం నంబర్ 9441401084కు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యవతి రాథోడ్ సభను విజయవంతం చేయాలి

శివ్వంపేట, నవంబర్ 4: నర్సాపూర్ పట్టణంలో కంజర్లశంకర్‌యాదవ్ గార్డెన్‌లో (ఆదివారం) నేడు నిర్వహించే సభకు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ హాజరుకానున్నారని, సభను విజయవంతం చేయాలని శనివారం శివ్వంపేట మండల గిరిజన నాయకులు పిలుపునిచ్చారు. గోమారంలో వారు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుంచి గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ రవినాయక్, గిరిజన సంక్షేమ సంఘం తాలుకా అధ్యక్షుడు సూర్యం చౌహాన్, బీఆర్ఎస్ గిరిజన సంఘం అధ్యక్షుడు రవినాయక్, రాజునాయక్, నరేశ్‌నాయక్, సురేశ్‌నాయక్, హర్జానాయక్, రమేశ్‌నాయక్, దేవేందర్, శ్రీనునాయక్, ప్రసాద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న స్వీప్ అధికారి రాజిరెడ్డి

## ఓటుతో సరైన నాయకుడిని ఎన్నుకోవాలి

మెదక్ రూరల్, నవంబర్ 4: ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని 'స్వీప్' అధికారి రాజిరెడ్డి అన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు వేసి సరైన నాయకుడిని ఎన్నుకోవాలని శనివారం మెదక్ మండలంలోని మంబోజిపల్లిలోని గీతా ఉన్నత పాఠశాలలో విద్యార్థులు రంగులతో బొమ్మలు వేసి, ప్రతిజ్ఞా చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుగణకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కొత్తపల్లిలో 'మాక్ పోలింగ్'

పాపన్నపేట, నవంబర్4: మండలంలోని కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం 'మాక్ పోలింగ్' నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎన్నికల నామినేషన్, పోలింగ్, ఈవీఎంలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రయోగాత్మకంగా ఓటింగ్ నిర్వహించారు. ఓటింగ్ కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొనగా, ఐదుగురు (విద్యార్థులు) అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వీరికి ఎన్నికల గుర్తులు సైతం కేటాయించారు. ఈ ఎన్నిక సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగగా, కొత్తపల్లి కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు సురేందర్‌గౌడ్‌తోపాటు ఉపాధ్యాయులు మాధవ్ రెడ్డి, సోమశేఖర్, శ్రీనివాస్, మధు, తులసిరాం, రాములు, సుహాసిని, తదితరులు ఎన్నికల తీరును పరిశీలించారు.

## దళారులకు ధాన్యం అమ్మి రైతులు మోసపోవద్దు

- మెదక్ పీఏసీఎస్ సీఈవో సాయికుమార్

మెదక్ రూరల్, నవంబర్ 4: ప్రభుత్వం రైతులకు ప్రయోజనం కలిగించాలనే ఉద్దేశంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నదని మెదక్ పీఏసీఎస్ సీఈవో సాయికుమార్ అన్నారు. శనివారం మెదక్ మండలంలోని మాగ్దుంపూర్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం రైతులకు ప్రయోజనం కలిగించాలనే ఉద్దేశంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.

ఏ గ్రేడ్ ధాన్యం రూ.2203, సాధారణ రకం రూ.2183 మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. తేమ 17 శాతం మించకుండా ఎఫ్‌సీఐ ప్రమాణాలకనుగుణంగా నాణ్యమైన ధాన్యం కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో హన్మంత్‌రెడ్డి, రాములు , అరవింద్, రాజు, గిరిగౌడ్, ఎల్లం, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

GENERAL PUBLIC is hereby informed that **Thallapally Bal Raj** son of Thallapally Kamalaiaha, Resident of 2-92, Mulugu Mandal, Tuniki Bollaram, Telangana-502279, has represented that he has lost his Original Sale Deed document of below mentioned scheduled property i.e., registered Sale Deed No.5865/2012 dated 12.11.2012 registered at GAJWEL SRO, the same was purchase from **Venkannagari Narayana Reddy** If any person/s, institution etc. have any objection, claim, title over the below mentioned schedule property, they are hereby called upon to approach the undersigned with all documentary proof within 10 days from the date of this publication, in case no objections are received within the aforesaid time, it shall be presumed that there are no claimants and he is entitled to Sale, Gift, Transfer and assigned the said Property. Thereafter will not be entertained and will deemed void.

**SCHEDULE OF PROPERTY**

All that the piece and Parcel of the Open Land admeasuring 109.33 Sq.yards, in Survey No.246/ Situated at Tuniki Bollaram Village Mulugu Mandal, Medak District. Under SRO GAJWEL and bounded by:

**North :** Land of Veerannagari Yellareddy,
**South :** Vantimamidi to Tunki Bollaram Road
**East :** Plot of Talapalli Bal Raj,
**West:** House of Veerannagari Srinivasa Reddy

**CHINTHAM KIRAN KUMAR** Advocate,
Flat No.203, 2nd Floor, SRT 340
Satyanivas Apartment, Santhnagar,
Hyderabad-500018,
Cell: 9618829249